క్లుప్తంగా

మోసగాళ్ల వలలో పడొద్దు

ఎస్పీ శరత్ చంద్ర పవార్

మహబూబాబాద్ రూరల్: ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోవద్దని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. ఈసందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. అపరిచిత వక్తులు పంపే యూట్యూబ్ లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. అలాంటి మోసాలు జరిగితే హెల్ప్ లైన్ నంబర్ 1930 లేదా డయల్ 100 కి కాల్ చేసి మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని తెలిపారు.

చెత్తను వేరుచేసి ఇవ్వాలి



మహబూబాబాద్: ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 స్వచ్ఛతోత్సవ్‌లో భాగంగా బుధవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన వైద్యశాల నుంచి నెహ్రూసెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, డీఎంసీ విజయ, గంగాధర్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, పర్యావరణ అధికారి క్రాంతి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హోమపూజ



దోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ సీతారామాంజనేయస్వామి ఆలయంలో బుధవారం హోమపూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు హోమపూజ నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు నున్నా రమణ, భారతి దంపతులు, సర్పంచ్ నున్నా జయలక్ష్మిజగన్, ఎంపీటీసీ సభ్యులు మల్లికార్జున్ పాల్గొన్నారు.

ల్యాబ్ పరికరాలు అందజేత

మరిపెడ: పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు అన్నిరకాల సౌకర్యాలుంటే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని క్యూరియా ఫార్మ సంస్థ హైదరాబాద్ డైరెక్టర్ చిక్కాల వెంకటరమణ అన్నారు. మరిపెడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం రూ.3.50లక్షల విలువచేసే ల్యాబ్ మెటీరియల్, 40 బెంచీలు, స్పోర్ట్స్ కిట్స్, ప్లేట్స్, కంప్యూటర్లు, ప్రింటర్లను సంస్థ పక్షాన వెంకటరమణతోపాటు హెచ్ఆర్ బోనగిరి జ్యోతి, సౌమిత, గందసరి స్టాలిన్‌లు అందజేశారు. హెచ్ఎం అనంతరావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మరిపెడ రూరల్: పల్లెలను ప్రగతి పథంలో నడిపించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని భారత జాగృతి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి అన్నారు. మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో ఎస్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి మంజూరు అయిన రూ.40లక్షలతో గ్రామంలోని పలు అంతర్గత వీధుల్లో సీసీ రోడ్లను బుధవారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ నూర్జహాన్ సత్తార్, సిరాజ్, వీరన్న పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై అవగాహన

గూడూరు: ప్రతీ రైతు ఇంటి ఆవరణలో చిరుధాన్యాల సాగుపై దృష్టి కేంద్రీకరించాలని లోడి సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని భూపతిపేట రైతువేదికలో బుధవారం సంస్థ ఆధ్వర్యంలో సీతానగరం, వెంగంపేట, చిన్న ఎల్లాపురం, భూపతిపేట పరిధిలోని రైతులకు చిరు ధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. అనంతరం సాగుకు సంబంధించిన డెమో ప్రదర్శించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పిచ్చిరెడ్డి, కోల యశోద, మురళి పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

కేసముద్రం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి అనురాధ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. వచ్చే నెల 2,3వ తేదీలతో భద్రాద్రి కొత్తగూడెంలో జరగనున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలన్నారు. నాయకులు రాజు, వెంకన్న, శ్యామల, బాబు పాల్గొన్నారు.

షాపుల్లో చోరీ

గూడూరు: మండల కేంద్రంలోని ప్రధాన జాతీయ రహదారి పక్కన రెండు షాపుల్లో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బుధవారం ఉదయం షాపులు తెరిచిన యజమానులు చోరీ జరిగిన తీరును చూసి కంగుతిన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వివరాల ప్రకారం మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ పక్కనే యూనియన్ బ్యాంకు కాంప్లెక్స్‌లో ఒక మెడికల్ షాపు, మరొక సైకిల్ షాపులో దొంగలు చోరీకి పాల్పడ్డారు. సైకిల్ షాపులో రూ.35వేలు దొంగిలించినట్లు యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. క్లూస్ టీం వచ్చి ఫింగర్ ప్రింట్లు తీసుకెళ్లినట్లు షాపుల యజమానులు పేర్కొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధించాలి

- ఆర్డీఓ రమేష్
- వలు ప్రభుత్వ పాఠశాలల్లో పది విద్యార్థులకు వీడ్కోలు

పెద్దవంగర: ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆర్డీఓ రమేష్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎర్రోజు విజయ్‌కుమార్, ఎంపీటీసీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీరాం రాము, సుధీర్, హెచ్ఎం కవిరాజు, ఉపాధ్యాయులు ల్గొన్నారు.

పదో తరగతి కీలకం

దంతాలపల్లి: విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే 10వ తరగతిలో ప్రథమస్థానంలో ఉత్తీర్ణత కీలకమని జిల్లాపరిషత్ ఉపాధ్యక్షుడు నూకల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద ముప్పారం జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో బుధవారం పది విద్యార్థులకు వీడ్కోలు నిర్వహించారు.

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ శ్యాంసుందర్, హెచ్ఎం రెహమాన్, హెచ్ఎం లలిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూరుశాతం ఫలితాలు సాధించాలి

గార్ల: విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించి తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఎస్సై బానోత్ వెంకన్న కోరారు. బుధవారం గార్ల బాలికోన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎస్ఎంసీ చైర్మన్ మైసా అశోక్, ఏఎస్సై రవీందర్ పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మహబూబాబాద్ అర్బన్: పదో తరగతి వార్షిక ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశానికి ఆయన హాజరయ్యారు. హెచ్ఎం మురళి, ఉపాధ్యాయులు వాసుదేవ్, శ్రీరామ్, వెంకన్న, పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎస్సెస్సీ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డీసీఎస్ శర్మ, హెచ్‌డబ్ల్యూఓ పద్మ, ఉపాధ్యాయులు వెంకన్న, భద్రు, అనిల్, రవి, రాము పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో..



బయ్యారం: బాలుర ఉన్నత పాఠశాలలో..



చిన్నగూడూరులో వీడ్కోలు సమావేశం..



పెద్దవంగర: జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఆర్డీఓ రమేష్



దంతాలపల్లి: మాట్లాడుతున్న వెంకటేశ్వరరెడ్డి



గార్ల మాట్లాడుతున్న ఎస్సై

ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి

బయ్యారం: పదోతరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా పబ్లిక్ పరీక్షలను రాయాలని ఎంఈఓ పూల్‌చంద్ అన్నారు. బుధవారం బయ్యారంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ అధ్యక్షులు వెంకన్న, ఇన్‌చార్జ్ హెచ్ఎం లింగరాజు, ఉపాధ్యాయులు చంద్రమోహన్, వెంకటేశ్వర్లు, రవీందర్, రాంనాయక్, ధనుంజయ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కేసముద్రం: సైబర్ నేరాలపై విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని ప్రిన్సిపాల్ విజయలలిత సూచించారు. బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో సైబర్ అంబాసిడర్ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థినులకు అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ బాబు, సైబర్ అంబాసిడర్ సభ్యులు ధనలక్ష్మి, స్వప్న పాల్గొన్నారు.

గార్ల: గార్ల బాలుర ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై ఎస్సై బానోత్ వెంకన్న బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి చైతన్య పరచడమే సైబర్ అంబాసిడర్ ప్రధాన లక్ష్యమని షీటీం ఎస్సై ఐ.సునంద అన్నారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం సైబర్ అంబాసిడర్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఎస్సై ఐ. సునంద హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్సై ఆనందం, ప్రిన్సిపాల్ రూపాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

గార్ల: గ్రామదీపికలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ బుధవారం గ్రామదీపికలు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభారాణి, మౌనిక, వినోద, సరస్వతి, మాలతి, లక్ష్మి, రమ, ఉమ పాల్గొన్నారు.

దేశం కోసం రాహుల్ కుటుంబం త్యాగం

మహబూబాబాద్ రూరల్: రాహుల్‌గాంధీ కుటుంబం దేశ ప్రజల కోసం త్యాగం చేసిందని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ అన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రాహుల్‌గాంధీపై వేటు వేయడం సరికాదన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాధ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ అన్సారీ, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అంబాల శివకుమార్, జవహర్‌లాల్ పాల్గొన్నారు.

దోర్నకల్: బీజేపీ పాలకులు రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మాళోత్ నెహ్రూనాయక్ అన్నారు.



మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న బలరాంనాయక్

రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ మండలంలోని గొల్లచర్ల క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జగదీష్, లాలూనాయక్, ఉపేందర్ గౌడ్, శ్రీను, తారాచంద్, బాషాసింగ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి అందరూ ఆహ్వానితులే

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు

మహబూబాబాద్ అర్బన్: ఈనెల 31న మానుకోట జిల్లా బీజేపీ నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవం ఉంటుందని, దీనికి సబ్బండవర్గ ప్రజలందరూ ఆహ్వానితులేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రాంచందర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ నూతన కార్యాలయ పనులను ఆయన పర్యవేక్షించిన అనంతరం మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీజేపీ కార్యాలయాలను ఈనెల 31న పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా సిద్దిపేట జిల్లా నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు యాప సీతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, పార్లమెంట్ జాయింట్ కార్యదర్శి సింగారపు సతీష్, జిల్లా కోశాధికారి శ్యాంసుందర్ శర్మ, మానుకోట అసెంబ్లీ కన్వీనర్ మోసంగి మురళి, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మదన్, సిరికొండ సంపత్, పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాంచందర్ రావు

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



మరిపెడ రూరల్: వీరారం హైస్కూల్‌లో ..

మరిపెడ రూరల్: మండలంలోని వీరారం జెడ్పీ హెచ్ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ కొడకండ్ల ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ మెడికల్ జనరల్ స్టోర్స్ వీరారం నిర్వాహకులు గొడుగు శ్రీను-స్వాతి ఆర్థిక సాయంతో పరీక్షల సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆర్.వెంకన్న, గుండె రామన్న, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

నెల్లికుదురు: మండలంలోని చిన్నముప్పారం గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు జగన్, మహేష్, కట్టమల్లు పాల్గొన్నారు.

గూడూరు: పదిలో ఉత్తమ శ్రేణిలో రాణించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటక్రిష్ణారెడ్డి అన్నారు. మండలంలోని తీగలవేణి జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశాడు. మందుల ప్రవీన్ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పరీక్ష సామగ్రి జెడ్పీ కోఆప్షన్ ఎండి.ఖాసీం చేతుల మీదుగా పంపిణీ చేశారు.

గార్ల: మండలంలోని ముల్కనూరు హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు చేతన ఫౌండేషన్ నిర్వాహకులు వెనిగళ్ల వెంకటేశ్వరరావు బుధవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. హెచ్ఎం వెంకట్రావ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

దోర్నకల్: గ్రామాల్లో బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఎంపీడీఓ అపర్ణ కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం బాలల అక్రమరవాణ బాల్యవివాహాలను అరికట్టడంపై గ్రామ నిఘా కమిటీలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామాల్లో బాలికలు ఆపదలో ఉంటే 1098కు సమాచారం అందించాలని కోరారు. బాలల అక్రమరవాణ, బాల్యవివాహాలను అరికడుతూ బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై రవికుమార్, ఎంపీఓ మున్వర్‌బేగ్, ప్రాజెక్ట్ మేనేజర్ ఎర్ర శ్రీకాంత్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ తప్పెట్ల వెంకటేష్, సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీఓ అపర్ణ

శిశు మాసోత్సవాలు

మరిపెడ రూరల్: మనం తినే ఆహారంలో నిత్యం చిరుధాన్యాలను చేర్చుతేనే ఆరోగ్యం మెరుగు పడుతుందని మరిపెడ జెడ్పీటీసీ తేజావత్ శారద అన్నారు. బుధవారం మండలంలోని మూలమర్రితండాలోని అంగన్‌వాడీ కేంద్రాలు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళ, శిశు మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణ, ఐసీడీఎస్ సీడీపీఓ శిరీష, సర్పంచ్ తేజావత్ జగినిలాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కురవి: సీరోలు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం మానుకోట మహిళా శిశు మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ రంగమ్మ, సురేందర్, కార్యదర్శి సతీష్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: మండలంలోని జంగిలిగొండ గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శిశు మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సాయిలు, జ్యోతి, ఉపేంద్ర, శ్రీలత పాల్గొన్నారు.

జంతు బలికి పాల్పడితే కఠిన చర్యలు

మరిపెడ రూరల్: ఎవరైన వ్యక్తులు జంతువుల బలికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని మరిపెడ సీఐ ఎన్.సాగర్, మరిపెడ తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ అన్నారు. కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు మరిపెడ పోలీస్, రెవెన్యూ ఆధ్వర్యంలో మండలం డీఎస్ఆర్ జెండాల్ తండాలో జంతుబలులపై తండా వాసులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జంతువులను వధించడంపై అధికారులందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై పవన్‌కుమార్, సర్పంచ్ భూక్య రామతార రెడ్యానాయక్ పాల్గొన్నారు.

సర్పంచ్‌లు అధైర్య పడొద్దు

- పెండింగ్ బిల్లులు మొత్తం చెల్లిస్తాం..
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

నెల్లికుదురు: సర్పంచ్‌లు అధైర్యపడొద్దని పెండింగ్ బిల్లులు మొత్తం వారంలో చెల్లించేందుకు కేసీఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం ఆతీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మూడోసారి మానుకోట గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా ఇన్‌చార్జ్ పురాణం సతీష్ సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, నాయకులు రమేష్, బాలాజీ నాయక్, తొర్రూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్

సంక్షిప్త సమాచారం

వార్డు అభివృద్ధికి కృషి

మహబూబాబాద్: వార్డు అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ హరిసింగ్‌నాయక్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని శనిగపురం గ్రామంలో బుధవారం రూ.5లక్షలతో నిర్మాణం చేయనున్న సీసీ డ్రెయినేజీ పనులకు కౌన్సిలర్ శంకుస్థాపన చేశాడు. ఈ కార్యక్రమంలో డీఈ సీహెచ్ ఉపేందర్, మల్లయ్య, కుమారస్వామి, రవి, ఉపేంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు

మరిపెడ: ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలున్నాయని వైద్యాధికారి గుగులోతు రవికుమార్ అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణికి సుఖప్రసవం చేశారు. అనంతరం కేసీఆర్ కిట్‌ను అందజేశారు.

పంచలోహ విగ్రహాల అందజేత

కేసముద్రం: మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకల సందర్భంగా శ్రీ సీతారామ చంద్రస్వామి, లక్ష్మణస్వామి, ఆంజనేయ స్వామి పంచలోహ విగ్రహాలను సర్పంచ్ రావుల విజిత రవిచందర్‌రెడ్డి దంపతులు బుధవారం అందచేశారు.

బ్రిడ్జి పనుల పరిశీలన

దోర్నకల్: వెన్నారం-తొడేళ్లగూడెం గ్రామాల మధ్య వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ డీఈ మహేష్ ఆదేశించారు. బుధవారం ఆయన పనులు పరిశీలించాడు. నిర్మాణ పనులు త్వరగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

శ్రీరామ నవమికి ప్రత్యేక బస్సులు

నెహ్రూసెంటర్: శ్రీరామ నవమిని పురస్కరించుకుని మహబూబాబాద్ ఆర్టీసీ డిపో నుంచి భద్రాచలంకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించినట్లు డిపో మేనేజర్ జె.విజయ్ బుధవారం తెలిపారు. రెగ్యులర్ బస్సులతో పాటు 4 ప్రత్యేక బస్సులు ఉదయం 5 గంటల నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

చిన్నగూడూరు: కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి పలు కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయని, వాట్సాప్ గ్రూప్‌లో పోస్టులు పెడుతూ నాయకుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం

పెద్దవంగర: ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జాగ్గా నాయక్, ఎంపీటీసీ బానోతు రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని రెడ్డికుంట తండాలో సర్పంచ్ జాగ్గా నాయక్ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి వెలుగు దేశంలోనే గొప్ప కార్యక్రమం అన్నారు. ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, వైద్యాధికారులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

బయ్యారం: ఏప్రిల్ 2,3 తేదీల్లో భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో నిర్వహించనున్న ఇఫ్టూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఇఫ్టూ అనుబంధ టైల్స్‌వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదార్ పిలుపునిచ్చారు. బుధవారం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు వీరభద్రం, శంకర్, శ్రీరాములు, ఆదినారాయణ, పాష, శ్రీను పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన అవసరం

దోర్నకల్: ప్రతీ ఒక్కరూ పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న కోరారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుధవారం పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్ పోటు జనార్దన్, ఫకీరాతండా సర్పంచ్ గుగులోత్ సునీత, హెల్త్ అసిస్టెంట్ అహ్మద్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

పెద్దవంగర: మండలంలోని అవుతాపురం గ్రామాని చెందిన మల్లయ్యకు రూ.60వేలు, అమర్‌సింగ్ తండా స్వరూపకు రూ.27వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అందజేశాడు.

దెబ్బతిన్న పంటలను పరిశీలించాలి

బయ్యారం: ఇటీవల కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పరిశీలించాలని అల్లిగూడెం సర్పంచ్ సుభద్ర, మాజీ ఎంపీటీసీ రాములమ్మ డిమాండ్ చేశారు. అల్లిగూడెం పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న చేలను పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో పరిశీలించారు. మండల కార్యదర్శి ధనసరి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశానికి సర్పంచ్ ఎగనామం

దంతాలపల్లి: దంతాలపల్లి మేజర్ పంచాయతీలో నిర్వహించిన పాలకవర్గ సమావేశానికి సర్పంచ్ రాకుండా ఎగనామం పెట్టాడని వార్డు సభ్యులు ఆరోపించారు. బుధవారం గ్రామంలో ఉన్న సమస్యలపై సమావేశం నిర్వహించారు. వేసవిలో నీటి సమస్య గురించి చర్చించి, తగిన మార్గాలు తీసుకోవాలని కొన్నిరోజుల క్రితం ఎజెండా పెట్టుకున్నామని వారు తెలిపారు. చెప్పిన ప్రకారం వార్డు సభ్యులు సమావేశానికి హాజరైనా సర్పంచ్ మాత్రం హాజరుకాలేదన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు సోమేష్, ఉప్పలయ్య, నాగేష్, కృష్ణ, ఉపేంద్ర, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

గూడూరు: పురుగుల మందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం చేసిన ఓ మహిళ చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లైన్‌తండాకు చెందిన భూక్య సురేష్, మానస (25) హైదరాబాద్‌లో పనులు చేసుకుంటూ ఉంటున్నారు. ఈనెల 23వ తేదీన భార్యభర్తలు ఇద్దరు గొడవ పడ్డారు. దీంతో మనస్తాపం చెందిన మానస ఇంట్లో పురుగుల మందు తాగింది. హైదరాబాద్‌లో చికిత్స అందించారు. లైన్‌తండాకు తీసుకొస్తుండగా, మార్గమద్యంలో మృతిచెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రజలు ఆందోళన చెందనవసరం లేదు

గార్ల: మండలంలోని నగరం సమీపంలో గల బెరైటీస్ గనుల ప్రాంతంలో చిరుత తిరుగుతున్నట్లు అటవీ అధికారుల ప్రచారం అవాస్తవం అని, ప్రజలు భయాందోళన చెందనసవసరం లేదని బాలాజీతండ సర్పంచ్ ఆర్ శంకర్ బుధవారం తెలిపారు.ఇట్టి విషయమై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ భిక్షపతిని 'సాక్షి' వివరణ కోరగా వారం రోజుల క్రితం ఓ వృద్ధుడు మైనింగ్ ప్రాంతంలో చిరుత కనిపించినట్లు తెలిపాడని, ప్రస్తుతం నగరం, బాలాజీతండా గ్రామాల్లో గ్రామస్తులను అడిగితే మాకు ఎక్కడా చిరుత కనిపించలేదని తెలిపారని పేర్కొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు రాంచందర్‌రావు, సునీత, రాంచంద్రమ్మ, ఇమాం, తదితరులు పాల్గొన్నారు.

గార్ల: టీడీపీ ఆవిర్భావ దినోత్సవం గార్లలో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సత్యం, సుజ్ఞానప్రసాద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ చైర్‌పర్సన్‌కు ఘన సన్మానం



కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం కేసముద్రం చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసిని, దుర్గేష్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు వోలం మురళి, కూన భద్రాద్రి, సెక్రటరీ శ్రీరాం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ప్రభుకిరణ్ పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నియాకమైన కేసముద్రం మార్కెట్ డైరెక్టర్లు వోలం మురళి, అనుమాండ్ల వేణుగోపాల్, జిల్లా పెరకసంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సైదులును బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పలయ్య పాల్గొన్నారు.